# నేనేం పాపం చేశాను

— స్వాతి



ఎన్నేళ్ళ తరువాత మళ్ళీ ఈ సమాగమం.

పాతికేళ్ళ తరువాత!

పాతికేళ్ళు!

ఎన్ని జ్ఞాపకాల్ని కలబోసుకోము.

ఎన్ని తీపిగుర్తుల్ని వెనక్కి లాక్కురాను.

ఏదో చెప్తోంది మాధురి. పేరుకి తగ్గ స్వరమాధుర్యం ఆమెది. ఆమె చెప్పేమాటల్ని వినడం లేదు. ఆ కంఠంలో అంత తీయదనం ఎలా వచ్చిందా అని ఆలోచిస్తున్నాను.

హఠాత్తుగా మధ్యలో ఆగిపోయింది మాధూరి–అదీ ఏదో పదం మధ్య –పాట మధ్యలో వీణతీగ తెగినట్టు...

"హే...ఇదన్యాయం–నువ్వింత ద్రోహం చేస్తావనుకోలేదు"సీరియస్‌గా మొహం పెట్టింది.

"నేనా? ద్రోహమా?" తెల్లబోయాను.

"కాదేంటిమరి? ఈరోజు ఎన్నో తారీఖు?"

"ఇరవై"

"ఏ నెల?"

"జులై"

"ఇంకా నటించకు. ఈరోజు ప్రపంచం తల్లక్రిందులైనా నువ్వు మరచిపోవని నాకు తెలుసు–"

తలదించుకున్నానా? వాలిపోయిందా?

ఏమో!

"చెప్పు–"

"మర్చిపోవాలని ప్రయత్నం. నేను పుట్టినరోజు గుర్తుంచుకోదల్చు లేదు" మెల్లగా చెప్పినా ధృఢంగా వుంది నా మాట.

"సుమా!" నివ్వెరపడింది మాధురి.

"అవును మధూ...ఎందుకు పుట్టానా అని బాధగా వున్నా–దాని కోసం బాధపడలేనంత దూరం జీవితంలో నడిచొచ్చేసాను.అందుకే కనీసం పుట్టినరోజైనా మర్చిపోదామని నా ప్రయత్నం"

కళ్లల్లో నీళ్ళు తిరిగాయి–రెండేళ్ళ తరువాత ఈ కళ్ళల్లో నీళ్ళు నిర్లిప్తంగా నిర్వికారంగా బ్రతగ్గలిగిన నేను రాయినైపోయాననుకున్నాను కాని కాలేదా?

ఇంకా శిలాముఖ సౌకుమార్యన్నేనా?

'రాయినైనా కాకపోతిని..' అని ఎన్నిసార్లు ఏడ్చుకోలేదు.

ఏదైనా కోసుకునో గీసుకునో దెబ్బ తగిలో బాధనిపించినప్పుడు ఓహో శరీరం ఇంకా సజీవంగా వుంది కాని మనసు మాత్రం శిలే అని ఎన్నిసార్లు ఈ రెండేళ్ళుగా నాకు నేను చెప్పుకోలేదు.

"పేరుకి తగ్గంత డెలికేట్‌గా ఉంటే ఎండ పొడ సోగ్గానే వాడిపోతావు సుమా" అని ఎన్నిసార్లు మాధురి ఎగతాళి చెయ్యలేదు.

"అదేంటి సుమా? పనిమాలా ఏడిపించానా?"

"ఉహూ..."


"మరా కన్నీళ్ళేమిటి?"

"ఇవా? ఇవి రెండేళ్లుగా పలకరించే వాళ్ళు లేక కంటిపొరల వెనక దాగిపోయాయి–గడ్డకట్టి మంచుముక్కలయ్యాయి. ఇవుడు నీ పరామర్శ వేడికి కరిగి ఉరికొచ్చాయి"

"స్వశక్తితో పైకొచ్చి–జీవితంలో ఎన్నో సాధించావని గర్వపడ్డాను. నలుగురూ నీ గురించి ఆ మాటే అనుకుంటారు– మరి ఇదేంటి?"

"నిజమే మధూ. పైకొచ్చాను–ఎలాగ? కనీసావసరాలు తీరకపోయినా–ఎవరెన్ని రకాల అవమానించినా– కట్టుకుందుకు బట్టా తిన డానికి తిండీ లేకపోయినా – లైబ్రరీలో కూర్చుని చదివి డిగ్రీ సంపాదించుకున్నాను. వేసవి మిట్ట మధ్యాహ్నం కాళ్ళకి చెప్పులూ, తల మీద గొడుగూ లేకపోయినా కిలోమీటర్లు కిలోమీటర్లు మాడిపోతూ నడిరోడ్డున ఒంటరిగా నడిచెళ్ళి, పరీక్షలు వ్రాసొచ్చి డిగ్రీ సంపాదించుకున్నాను.

కాని...ఆ టెంపరరీ ఉద్యోగంలో చేరాకగానీ నాకు అర్థం కాలేదు ఆడపిల్లకు డిగ్రీలు కాదు కావలసింది–అండదండలని. తలమీద గొడుగుకాదు–మంచి చెడులు చూసే మగదక్షత సమానత్వం ఇవ్వదని.



**న్యూజెర్సీ కళాసమితి, ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక సంయుక్తంగా నిర్వహించిన '97 కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ**

అలా ఇవ్వగలిగితే ఎదిగిన అమ్మా యిల పెళ్ళిళ్లు కాకపోయినా బాధ లేదు. ఒక్కగానొక్క కొడుకూ హాస్ట ల్‌లో - చదువుకోవాలని ఆయన పట్టు పట్టేవాడు కాదు.

కూతుళ్ళ సౌఖ్యం కంటే నా కొడుకు ఉన్నతే ముఖ్యం 'కన్నతల్లి' మా అమ్మ అనేదీ కాదు"

"ఇంతకీ - మీ అమ్మా నాన్నా అక్కడే ఉన్నారా?"

"ఉహు...నీకు తెలీదా? రెండే ళ్లైంది. అమ్మపోయింది..."

"అయ్యో-"

"క్యాన్సర్..హైదరాబాద్‌లో టెస్టు లన్నీ చేయించాక తెలిసింది. పైల్స్ పైల్సనీ చాలా అశ్రద్ధ చేసారు.

డయాగ్నైజ్ చేసాక అక్కడ ఆవిడ్ని క్కర్తినీ ఉంచడం మాకు నచ్చలేదు. అక్కడే ఉండమన్నాం...

ఆరోజు జులై ఇరవై. ఆరోజునే బాంబేలో ఉన్న తమ్ముడి దగ్గరకు బయల్దేరారు.

నెలరోజుల తరువాతొచ్చే తమ్ముడి పుట్టినరోజుకి మంచి ఖరీదైన పాంట్ షర్ట్ కుట్టించి రెడీ చేసుకున్న అమ్మకి ఆరోజు నా పుట్టినరోజని జ్ఞాపకమే లేదు. పదినెల్లుగా కాలు కింద పెట్ట కుండా చూసుకున్న నాకు ఆరోజు తల్లి ఆశీస్సులే అందలేదు.

ఆర్థికంగా మరో మనిషిని భరించే స్థితిలో లేను. కొత్తగా ఇల్లు కట్టుకు తలమునగా అప్పట్లో ఉన్నమేం- నెలకు ఆరేడు వేలు అప్పతెచ్చి రోజులు గడిపి-ఆవిడ్నుంచి ఆశిం చినది ఏమిటో. తెలుసా? 'మనం' అనే ప్రేమ.

కాని...కాని...

ఇచ్చి పుచ్చుకునే తెలుగుదనాన్ని పుణికి పుచ్చుకున్న అమ్మకి మేం పరాయి వాళ్లం.

మాకు ప్రేమ పంచేందుకు-నేను ఉద్యోగం చేసి నన్ను నేను త్యాగంచేసి కుటుంబ భారం నెత్తిన వేసుకోలేదు. వ్యక్తిత్వం వికసించి మంచీచెడూ విచ క్షించకుండా వాళ్ళు గీసిన లక్ష్మణరేఖ దాటిపోయాను.

నేను రెండు చేతులూ సంపా దించి వాళ్ళ కష్టాలు తీర్చలేదు. అందుకే నేనేం చెయ్యలేదు గనక వాళ్ళు నాకేం (కనీసం ప్రేమ) ఇవ్వలేదు.

పది నెల్లిక్కడున్నాక వెళ్ళినా మాకా విడ యోగక్షేమాల ఆచూకీ తెలీదు. సరిగ్గా మూడు నెల్లకి తెలిసిందే మిటో తెలుసా? అక్టోబర్ ఇరవైన ఆవిడపోయింది. బాంబేలో.

జులై ఇరవైన చూసినదే చివరి చూపు"

"ఈ విషయం తెలీదు మాకు-మీ నాన్నగారు?"

"ఎక్కడున్నారో తెలీదు-"

"సుమా?"

"అవును ఇది పచ్చినిజం. కులం గాని వాడిని చేసుకున్నాను గనక ఇన్నేళ్ళూ మా అమ్మ మాట మీద జాలిపడి నన్ను రానిచ్చారట.

నా మీద జాలిపడి మిగతావాళ్ళు స్థిరపడేందుకు నా సహాయ సహకా రాలంగీకరించారు.

నా మీద జాలిపడి ఇరవై అయి దేళ్ళు మా ధనసాయం అంగీకరిం చారు.

నా మీద జాలిపడి నన్ను అవ్వల పాలు చేసారు.

వీటన్నిటికీ ప్రతిగా నేనడిగింది పిడి కెడు ప్రేమ.

ఉహు!

దానికి నేనర్హురాలిని కాదు.

"నువ్వేం చేసావని మాకు..."

నిజమేగా!

ఇలా మా తమ్ముడు-

ఆయనగారికి మా అమ్మ చివరి మాటగా చెప్పిందట.

"వీళ్ళెవరూ ఏ విధంగానూ నీకు సాయపడలేదు గనక వాళ్ళెవరినీ నువ్వు చూడాల్సిన అవసరం లేదు.

'ఈ చూడటం' ఏమిటో నాకింకా అర్థం కాలేదు. చదువైపోయాక వరు గెత్తుకొచ్చి - 'మీ ఇంట్లో ఉంటా నంటే' ఉండనివ్వడం చూడటం కాదు.

"నేను ఎవరింట్లోనూ ఊరికే ఉండను-నెలకు రెండు వందలిస్తా నంటే" ఆ రెండు వందలు ఎలా సంపాదిస్తాడని చెప్పకునే ట్యూషన్లు అప్పగించడం చూడటం కాదు-" నువ్వు నా కెప్పుడో చచ్చిపోయావని" అన్నాక కూడా మళ్ళీ మళ్ళీ అవస రాలకు ఇంట్లో దిగితే పెదవి కదపక ఉండనివ్వడం చూడటం కాదు.

చూడటమంటే అడిగినప్పుడు వేలకు వేలు అందించడం చూడట మంటే అప్పులుచేసి వాళ్ళ అనవసరపు అవసరాల్ని ఇదేమిటని అడక్కుండా తీర్చడం.

అమ్మ బాగోగులు మాకు తెలియ పర్చాల్సిన అవసరం వాళ్ళకు లేదు.

"అమ్మ మాట కోసం నీతో మాటా మాటా వచ్చినా మాట్లా డాను...ఇహ ఆవిడే లేదు గనక నాకేం సంబంధం"

అందుకే ఆరేళ్ళు ఇంట్లో ఉంచు కున్న చెల్లెలి పెళ్లికి పిలకాల్సిన బాధ్యత తనకి లేదు.

నేనిహ వాళ్ళకి లేను.

ఆరోజున నా పుట్టినరోజున, అమ్మ బాంబే నుండి తిరిగి రావాలనీ వస్తుందనీ, 'అమ్మ'గా నాకు చిటి కెడు ప్రేమనందించాలనీ ఎంతో ఆశపడ్డాను.

ఆ ఆశలు అడియాసలయ్యాయి. నేను స్వార్థపరురాలిని-నా శరీరం కోసివ్వమన్నా ఇస్తాను కాని నన్ను ప్రేమగా చూడాలి.

'ఇది గరళం-మింగమన్నా మింగే స్తాను కాని అమ్మప్రేమ నాక్కావాలి.

ఈ ప్రపంచం డబ్బాదర్పాల మధ్య ఊయలూగుతున్నా నా లోకం మాత్రం 'ప్రేమ'

ప్రేమ కోసం ఏదైనా చేస్తాను.

ప్రేమ కోసం నన్ను నేను తాకట్టు పెట్టుకుంటాను.

కాని నా తపనకు ప్రతిగా ఏం మిగిలింది?

'నేను వాళ్ళకు లేను'

నా పుట్టిన రోజే నా ఆశలకు సమాధి నా ఉనికికి సమాధి-అం దుకే నా పుట్టినరోజు గుర్తుంచు కోను.

'అమ్మ'నించి నేనాశించినది పొందలేకపోయాను. ఆ బాధ ప్రతి క్షణం అమ్మగా నేను చెయ్యాల్సినది గుర్తు చేస్తుంటుంది.

అందుకే నా పిల్లల పుట్టినరోజులు నేను మర్చిపోను.

ఇదివరకు నా పుట్టినరోజు ఏడాది కోసారే.

ఇప్పుడు రెండుసార్లు

కళ్ళు తుడుచుకున్నాను-

"నిజమా సుమా? ఎందుకు...ఎం దుకలా?"

"అదే నాకూ అర్థం కానిది-

తల్లిదండ్రుల ప్రేమకూ నోచుకో కపోడానికి నేనేం పాపం చేసాను"